క్లుప్తంగా

యువశక్తి ఫౌండేషన్‌కు అవార్డు

ఖిల్లాఘనపురం: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేవలందిస్తున్న యువశక్తి ఫౌండేషన్‌కు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితమూర్తి శుక్రవారం వనపర్తి పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, రాష్ట్ర అధ్యక్షుడు గొబ్బూరు నవీన్, చైర్మన్ సాయితేజ, ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్ తదితరులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడంతో పాటుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న కృషి అమోఘమని ఎమ్మెల్యే కొనియాడారు.

ఎస్‌ఐ, హెచ్‌సీకి..

పాన్‌గల్: మండలంలో మెరుగైన సేవలు, విధుల్లో నిబద్ధత ప్రదర్శించడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందించే అవార్డుల్లో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పలువురు అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత కే మూర్తి చేతుల మీదుగా ఎస్‌ఐ వేణుతో పాటు హెచ్‌సీ చంద్రశేఖర్ ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మండల స్థాయిలో పోలీస్ అధికారులు వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందుకోవడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన పల్లాటి చిరాయువు దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాలలోని 13 మంది నిరుపేద విద్యార్థులను గుర్తించి వారికి కావాల్సిన దుస్తులు, చదువుకోవడానికి అవసరమైన నోట్‌బుక్స్ అందజేశారు. పేద విద్యార్థులకు తనవంతుగా సహాయపడాలనే ఉద్దేశ్యంతో జెండా పండుగ రోజున బట్టలు పంపిణీ చేయడం జరిగిందని దాత తెలిపారు. కార్యక్రమంలో దీర్ఘాయువు, నాయకులు బుచ్చిబాబు గౌడు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం బోరు డ్రిల్లింగ్



వీపనగండ్ల: గోవర్ధనగిరిలోని బీసీ కాలనీలో ప్రజలకు తాగునీటిని అందించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో శుక్రవారం బోరు వేశారు. వేసవి కాలంలో కాలనీ వాసులకు తాగునీటికి ఇబ్బందులు కలగకూడదని మంత్రి సహకారంతో బోరు వేసినట్లు కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, సుధాకర్‌రెడ్డి, కుమ్మరి వెంకటస్వామి, గట్టు లక్ష్మీనరసింహ, సుబ్రహ్మణ్యం, బొలమోని వెంకటస్వామి తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



పాన్‌గల్: మండలంలోని రేమద్దులకు చెందిన పిట్టల కాశయ్య ఈ నెల 11న అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2009–10 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన వారి మిత్ర బృందం శుక్రవారం గ్రామంలో స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందించారు. స్నేహితుడి పిల్లల చదువుకు తన వంతు సహాయం అందిస్తానన్నారు.

కోడేరు: మండల కేంద్రానికి చెందిన వడ్ల ముత్యాలమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబాన్ని వేంకటేశ్వర దేవాలయ సమితి చైర్మన్ హనుముల కృష్ణ పరామర్శించి రూ.10వేలు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరెడ్డి సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలు రూ.5వేలు అందజేశారు.

బావిలో మృతదేహం లభ్యం

పెబ్బేరు రూరల్: పెద్దగూడెం శివారులోని వ్యవసాయ బావిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వనపర్తి రూరల్ ఎస్‌ఐ నాగన్న వివరాల ప్రకారం.. వనపర్తి పట్టణంలోని జంగాల గుట్టలో నివాసం ఉంటున్న జంగాల శ్రీనివాసులు (23)కనిపించడం లేదని గురువారం భార్య శారద రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. శుక్రవారం పెద్దగూడెం శివారు వ్యవసాయ బావిలో మృతదేహం తేలడంతో స్థానికులు గుర్తించి సర్పంచు కొండన్నకు సమాచారం ఇచ్చారు. సర్పంచు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి శారదను తీసుకెళ్లి మృతదేహాన్ని చూపించారు. మృతదేహం తన భర్తదే అని ఆమె గుర్తించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.





ఖిల్లాఘనపురం ప్రాథమిక పాఠశాలలో..



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



దుప్పల్లిలో..

జెండా ఊంచా రహే హమారా..

సాక్షి, నెట్‌వర్క్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, గ్రామ పంచాయతీలు, రాజకీయ పార్టీలు, తదితర కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శిరీష, తహసీల్దార్లు బాల్‌రెడ్డి, కిషన్‌నాయక్, రాజు, వరలక్ష్మి, చాంద్‌పాషా, పాండునాయక్, అశోక్, అబ్రహం లింకన్, శ్రీనివాసులు, సీఐ కేఎస్ రత్నం, ఎస్‌ఐలు మంజునాథ్‌రెడ్డి, నరేందర్, ఎస్‌ఐ జగన్మోహన్, శ్రీహరి, వేణు, మురళి, ఎంపీడీఓలు వెంకటేశ్వర్లు, అఫ్జల్, కతలప్ప, జ్యోతి, విజయ్‌కుమార్, రఘురాములు, నాగేంద్రం, ఉసేనప్ప, కమిషనర్లు వెంకటేశ్వర్లు, నాగరాజు, మహమ్మద్ ఖాజా, విక్రమసింహారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్లు మంగమ్మ, గాయత్రి, కరుణశ్రీ, సుకేషిని, చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, విండో సీఈఓలు ప్రభాకర్‌రావు, నరేష్, వ్యవసాయాధికారులు డాకేశ్వర్ గౌడ్, సాజీద్‌రహమాన్, వెటర్నరీ డాక్టర్లు శివాజీ, శ్యామ్, వైద్యులు ప్రియాంక, వంశీకృష్ణ, చిరంజీవులు, ఎంపీపీలు కమలేశ్వర్‌రావు, డాక్టర్ చుక్కమాలతి, మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, గుంత మౌనిక, రఘుప్రసాద్, జెడ్పీటీసీలు మార్కసరోజ, రఘుపతిరెడ్డి, రాజేంద్రప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, హెచ్ఎంలు కరుణాకర్, బలరాముడు, విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఈ నాగేంద్రకుమార్, ఏఈ తులసీ, ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్, సింగిల్ విండో చైర్మన్లు వంశీధర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో మహనీయుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నాయకులు



వనపర్తిలో..



వీపనగండ్లలో..



గోపాల్‌పేటలో..



అమరచింతలో..



ఆత్మకూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో..



వనపర్తిలో..



మదనాపురంలో..



శ్రీరంగాపురం కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో..



ఆత్మకూర్‌లో..

పల్లెకు పోదాం.. పార్టీని అభివృద్ధి చేద్దాం

వనపర్తి టౌన్: ప్రతి గ్రామంలో బూత్ కమిటీని పటిష్టం చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు విస్తృతంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన 'పల్లెకు పోదాం.. పార్టీని అభివృద్ధి చేద్దాం' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పథకాలు అందేలా, కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రగతిని ప్రజలకు చూయించేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రమారి ఎడ్ల అశోక్‌రెడ్డి, రాష్ట్ర, నరేంద్ర రావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, భరత్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

అంతా నీ ఇష్ట రాజ్యమా?

మదనాపురం: స్థానిక మార్కెట్ చెర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి గణతంత్ర వేడుకల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, జాతీయ జెండా సాక్షిగా మహిళా అధికారిని అవమానించిన ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సరోజ జెండా ఎగరవేయాల్సి ఉండగా.. చైర్మన్ అహంకారంతో తానే జెండా ఎగరవేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో మార్కెట్ కమిటీలను రద్దు చేసిన సమాచారం రాలేదంటూ పదవిని వదలకపోవడం విచారమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమన్న, కురుమూర్తి దేవస్థానం పాలక మండలి సభ్యుడు గోపిస్వామి, మాజీ ఎంపీపీ మహదేవన్‌గౌడ్, హనుమాన్‌రావు, వడ్డె కృష్ణ, మల్లెపల్లి రవీందర్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గుండెపోటుతో వ్యక్తి మృతి

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లికి చెందిన తోట నర్సింహ (55) తన మనువడి పుట్టెంటుకలు తీసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం తిరుమలకు వెళ్లారు. ఈ సందర్భంగా కోనేరులో స్నానం చేసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు అందరూ కలిసి క్యూలైన్లో నిల్చున్నారు. గంట తర్వాత నర్సింహకు ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు టీటీడీ సిబ్బందికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన సిబ్బంది అంబులెన్స్‌ను పిలిపించి స్థానిక ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుమల నుంచి తిరుపతికి తీసుకొచ్చారు. తిరుపతిలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మితో పాటు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృత దేహాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు అంబులెన్స్‌లో స్వగ్రామానికి పంపించారు.

కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పాన్‌గల్: కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్‌యాదవ్, గోవర్ధన్ సాగర్, రాముయాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీపై దాడి విషయంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ, మంత్రి జూపల్లిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్‌ఎస్ నాయకులు పెంచి పోషించిన వారేనని, వారు అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన దళితబంధు పథకంలో వ్యక్తిగత కక్ష్యలను తమ పార్టీపై రుద్దడం సరికాదన్నారు. దాడులు, భూకబ్జాల సంస్కృతి బీఆర్‌ఎస్ పార్టీదే తప్ప కాంగ్రెస్‌ది కాదన్నారు. ఎన్నికలల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన వారికి ఇంకా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. కులం పేరుతో నాయకులను దూషించే పద్ధతి మంచిది కాదని హితువు పలికారు. దాడులను కాంగ్రెస్ పార్టీ, మంత్రి ఎట్టి పరిస్థితులల్లో సహించమని, నిందితుల విషయంలో చట్టం తన పని తను చేసుకుటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేయాలనుకుంటే బీఆర్‌ఎస్ నాయకులు గ్రామాల్లో తిరగలేరన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు విష్ణునాయుడు, అంజి, నాయకులు బాలస్వామి, లోకారెడ్డి, పుల్లారావు, బ్రహ్మయ్య, గోపాల్‌రావు, నరేందర్‌గౌడు, తిరుపతయ్య, బాలరాజు, లోక్యానాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

అమరచింత/ఆత్మకూర్: రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వామపక్షాల రైతుసంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ నల్ల చట్టాల రద్దు కోసం ఏడాది పాటు పోరాడిన కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్ట పరిహారం ఒక్కొక్కరికి రూ.కోటి ఇవ్వాలన్నారు. అనేక కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, రైతులు తగిన సమయంలో బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జీఎస్ గోపి, రాజన్న, రమేష్, అజయ్, వెంకటేష్, ప్రసాద్, శ్యాంసుందర్, సామేలు తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న వామపక్ష రైతు సంఘాల నాయకులు

మెటీరియల్స్ పంపిణీ

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్ క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్లబ్ చైర్‌పర్సన్ శ్రీదేవి, మహానంద్‌రెడ్డి, రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ ఖాజా, భీంరెడ్డి, పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

కొల్లాపూర్: పట్టణానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ టప్ప మహేష్ వర్ధంతి సందర్భంగా అతని మిత్రులు శుక్రవారం పేదలకు అన్నదానం చేశారు. మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్ సిబ్బది నర్సింహారావు, రహీంపాషా, ఇటికెల వెంకటేష్‌యాదవ్, చింటు, కేతూరి ధర్మతేజ, జల్లుల వెంకటకృష్ణ, డీలర్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్, బడితెల రాజు తదితరులున్నారు.

ఉత్తమ సేవలందించిన వారికి సన్మానం



పాన్‌గల్‌లో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



వీపనగండ్లలో..

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలల్లో స్వీపర్లు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు ప్రతినిత్యం పాఠశాలను శుభ్రం చేసే పనులు ఆటంకాలు లేకుండా నిర్వహించడంపై కుర్మయ్య, మద్దిలేటి, పక్కిరయ్య, వెంకటమ్మ, జంబులమ్మ, పాఠశాల విద్యార్థులకు జీరో ఖాతాలు అందించిన ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్‌ను, పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎస్‌ఎంసీ చైర్మన్ మల్లేష్‌ను సన్మానించారు.

ప్రజలకు సేవలు అందించిన పలువురికి సన్మానం

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులుగా ఎంపికై పదవీ విరమణ పొందిన వారితో పాటు ప్రస్తుతం ప్రజాప్రతినిధులుగా ఉంటూ గ్రామస్తులకు సేవలందిస్తున్న పలువురిని సర్పంచ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన బిచ్చన్న గౌడ్, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు టైలర్ రాము, ప్రస్తుత ఉపసర్పంచ్ మధుగని రాముడు, దేవాలయాల్లో పూజలు నిర్వహిస్తున్న చిన్న కుర్మయ్య, వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి వంశీకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, మహేశ్వరీ, ఎల్లమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలను శాలువాలతో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డిలు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

అమరచింత: డీఎంఆర్‌ఎం ట్రస్ట్ చైర్మన్ దేశాయి ప్రకాష్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులను ప్రదానం చేశారు. దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటపోటీలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించినట్లు ఆసంస్థ అధ్యక్షుడు సయ్యద్ కలాం పాషా తెలిపారు. విజేతలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బహుమతులను అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఎంఆర్‌ఎం ట్రస్ట్ సభ్యురాలు సౌజన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినోద్, అఖిల్, సందీప్, మహేష్, వంశీ, నాని తదితరులు పాల్గొన్నారు.

